నేడు జగద్గిరిగుట్టలో ఎమ్మెల్యే వివేకానంద్ కృతజ్ఞతయాత్ర

జగద్గిరిగుట్ట, జనవరి24: రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ గురువారం జగద్గిరిగుట్టలో కృతజ్ఞతా యాత్ర నిర్వహిస్తున్నట్టు కార్పొరేటర్ జగన్ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 11వరకు దేవమ్మబస్తీ, సంజయ్‌పురికాలనీ, జగద్గిరిగర్ కమ్యూనిటీ హాళ్లలో సమావేశాలు ఉంటాయి. అనంతరం పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. బీఆర్ఎస్‌నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

డిప్యూటీ సీఎంను కలిసిన హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను తెలంగాణ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ నేతలు కలిసి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, హరీశ్, ఉదయ్ తదితరులున్నారు.

పాఠ్య పుస్తకాలలో అంబేద్కర్ జీవిత చరిత్రను చేర్చాలి..

పాఠ్య పుస్తకాలలో అంబేద్కర్ జీవిత చరిత్రను చేర్చాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘం నేతలు శ్రీకాంత్, సాదా మహేశ్, కర్క చిన్నసాయి, జక్కుల అశోక్ ఉన్నారు.

సరిహద్దు నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

చందానగర్ - అమీన్‌పూర్ నాలా సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్, జనవరి 24 : చందానగర్ – అమీన్‌పూర్ సరిహద్దులోని నాలా సమస్యను వెంటనే పరిష్కరించి, శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశించారు. బుధవారం ఆయన చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి, అమీన్‌పూర్ మున్సిపాల్ చైర్మన్ పాండురంగారెడ్డి, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి నాలా సమస్యను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సరిహద్దు సమస్యతో అమీన్‌పూర్ ఎగువ మురుగును ఇష్టానుసారంగా వదిలివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్‌రెడ్డి, జలమండలి అధికారులు మేనేజర్ సుబ్రహ్మణ్యం, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కౌన్సిలర్ రాజు, నాయకులు బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, నాగరాజు, నరేందర్ బల్లా, తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ – అమీన్‌పూర్‌ల సరిహద్దులోని నాలా సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

కృష్ణదేవారాయ నగర్ కాలనీలో పర్యటన..

చందానగర్ డివిజన్ పరిధిలోని కృష్ణదేవారాయ నగర్ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి, అధికారులతో కలిసి కాలనీలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పర్యటించారు. సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేశారు.

అపర్ణ కౌంటీ ఔట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం

మాదాపూర్, జనవరి 24 : సరైన ఔట్‌లెట్‌లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అపర్ణ కౌంటీ కాలనీప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తితో బుధవారం ఆయన అధికారులతో కలిసి ఔట్‌లెట్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన ఔట్‌లెట్ లేకపోవడంతో నాలా కుచించుకుపోయి, సమస్య తీవ్రతరమైనట్లు తెలిపారు. ఔట్‌లెట్‌ను నేరుగా ఖాయిదమ్మ కుంటలో కలుపకుండా నాలాలో కలిపి చెరువును కలుషితమవ్వకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, ఆర్ఐ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతంగౌడ్, మల్లేశ్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాలికల చదువే భారతావనికి వెలుగు

జిల్లా విద్యాధికారి విజయకుమారి

కూకట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ బాలికల దినోత్సవంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి విజయకుమారి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : బాలికల చదువే భారతావనికి వెలుగని చదువే బాలికలకు రక్షయని.. బాలికలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ బాలికల దినోత్సవాల్లో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి విజయకుమారి, మండల విద్యాధికారి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతోనే సమాజంలో అసమానతలు తొలుగుతాయని, సాధికారత సాధ్యమవుతుందన్నారు. విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురువాచారి, సీనియర్ ఉపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్, జనవరి 24: నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లో బుధవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావుతో కలిసి 12వ రోజు కృతజ్ఞతయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రావినారాయణరెడ్డి నగర్, దేవేందర్‌నగర్, కట్ట మైసమ్మబస్తీ, పోచమ్మ బస్తీ, బందనావాజ్ బస్తీ, గాలిపోచమ్మ బస్తీ, నర్సింహబస్తీ, బతుకమ్మ బండ, బాలయ్యనగర్ బస్తీ, కైసర్‌నగర్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే తనకు అత్యధిక మెజార్టీని కట్టబెట్టి రికార్డు విజయాన్ని అందించిన నియోజకవర్గం ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజానీకం అందించిన స్ఫూర్తితో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానన్నారు. అంతకుముందు ఆయా బస్తీలకు చెందిన మహిళలు ఎమ్మెల్యేకు మంగళహారతులు పట్టి స్వాగతం పలుకగా, ఆయా బస్తీల ప్రజలు ఆయనకు పూలమొక్కలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజులరామారం కృతజ్ఞతయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ రావులశేషగిరిరావు

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

కుత్బుల్లాపూర్,జనవరి24: ప్రజల నుంచి వచ్చే సమస్యలతో పాటు, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదిన పూర్తి చేసేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం పేట్ బషీరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి సమస్యలపై వినతిపత్రాలను అందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

త్రివేణి స్కూల్‌లో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఆర్‌సీపురం ట్రాఫిక్ పోలీసులు

కొండాపూర్, జనవరి 24 : ట్రాఫిక్ నియమాలపై ఆర్‌సీపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ బృందంతో కలిసి శేరిలింగంపల్లిలోని త్రివేణి స్కూల్‌లో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పవన్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులలో అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలను నివారించి, సురక్షిత ప్రయాణాలను సాగించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్ట్‌లను ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, టీటీఐ టీంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ అడ్మిషన్లపై విచారణ జరపండి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘాల నేతలు వర్సిటీ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్‌కు వినతిపత్రాన్ని అందించారు. వర్సిటీ పీహెచ్‌డీ అడ్మిషన్లలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రశ్నాపత్రం లీక్ అయిందని ఆరోపణలు చేసిన ఓ విద్యార్థి కోసం ప్రొఫెసర్లు, మాజీ వోఎస్‌డీ కలిసి ఆ విద్యార్థితో పాటు అతని ముగ్గురు స్నేహితులకు పీహెచ్‌డీ అడ్మిషన్లు వచ్చారని దీనిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి సీబీసీఐడీతో విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు బాలునాయక్, వసుమతి, విద్యార్థి సంఘాల నేతలు రంజిత్, తేజా, శ్రీనునాయక్, జగన్, భానుప్రకాశ్, సందీప్, ప్రణయ్, కిరణ్ తదితరులున్నారు.

జెండా తగలబెట్టారని ఆందోళన

అల్లాపూర్,జనవరి24: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ నుంచి మాదాపూర్ వెళ్లే మార్గంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కాషాయజెండా తగలబెట్టారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పర్వత్‌నగర్ చౌరస్తాలో ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న మాదాపూర్ డీసీపీ వినీత్ పెద్ద ఎత్తున పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న త్యాగరాజ సంకీర్తనలు

కొండాపూర్, జనవరి 24 : త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవాలు బుధవారం మాదాపూర్‌లోని శిల్పారామంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ అన్నవరపు రామస్వామి, సంకీర్తన చూడామణి జేఎస్ ఈశ్వర్ ప్రసాద్ భాగవతార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. ఐదు రోజుల పాటు కొనసాగే త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవాలలో భాగంగా మొదటి రోజు జేఎస్ ఈశ్వర ప్రసాద్ భాగవతార్ 'ఎవరికై అవతారమెత్తితివో' భక్తిమార్గంలో నృత్య సంకీర్తనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సారథి, తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజ సంకీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కోసం మంత్రికి వినతి

కుత్బుల్లాపూర్,జనవరి24: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి పార్టీ శ్రేణులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం నియోజకవర్గంలో కావాల్సిన వైద్య సదుపాయాల కల్పన కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, జెమ్మి దేవేందర్, ప్రశాంత్‌గౌడ్ ఉన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

అల్లాపూర్, జనవరి 24 : ఓ వృద్ధురాలు అదృశ్యం అయిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన ముత్యం యాకయ్య సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ తన తల్లి ఎల్లమ్మ(60), కుటుంబ సభ్యులతో కలిసి మల్లంపేట్‌లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 18వ తేదీన యాకయ్య తన తల్లితో గొడవ పడ్డాడు. అదే రోజు మధ్యాహ్నం తల్లి ఎల్లమ్మను భాగ్యనగర్ మెట్రో స్టేషన్ వద్ద వదిలేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో స్టేషన్ వద్దకు రాగా.. తల్లి కనిపించలేదు. మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,జనవరి24: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) పరిధిలోని ఆయా డివిజన్ లల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. ఎన్ఎంసీ పరిధిలోని 13,14వ డివిజన్‌లల్లో బుధవారం సమస్యలపై వారు పర్యటించారు. అనంతరం స్థానికులు కొలన్ హన్మంత్‌రెడ్డి, కొలన్‌శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్సీ అభిలాషకు శుభాకాంక్షలు

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషకు జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ పుష్పగుచ్ఛాన్ని అందించి.. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొల్లా శంకర్, నాగేంద్ర, లక్ష్మణ్ రావు, సూర్య, రతన్, మహేశ్, ప్రసాద్, శ్రీనివాస్‌రావు, సుబ్బు, మధు, ముంతాజ్, రాధిక, లక్ష్మి తదితరులున్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24

కల్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అభినందన

కల్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, జనవరి 24 : బాలానగర్ డివిజన్ పరిధి కల్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అభినందించారు. బుధవారం వినాయక్‌నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో రవీందర్‌రెడ్డిని కల్యాణ్‌నగర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యకాలనీ నూతన అధ్యక్షులు వసంతరావు, ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, మాజీ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

న్యూ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులు, కాలనీవాసులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. న్యూ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని, పటిష్టమైన యూజీడీ నిర్మాణాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వరలక్ష్మి, లావణ్య, సాయి, రాజేశ్, తిమ్మరాజు, వెంకటేశ్, శంకర్, గాల్‌రెడ్డి, ప్రవీణ్, రామకృష్ణ, నరేశ్, బాలు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

- మియాపూర్, జనవరి 24

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,జనవరి24: ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,బీ ఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు బుధవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి



వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో డ్రైనేజీలను, ఇతర సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, అధికారులు వెంకటేశ్వర్లు, ప్రియాంక, ఆశ, రామచంద్రరావు, హిమగిరి రావు, రవి, వెంకటేశ్వర్‌రావు, గురవారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

- మియాపూర్, జనవరి 24

పరిటాల రవీంద్రకు నివాళులు

కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాలో దివంగత నేత పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నేతలు.. అట్లూరి దీపక్, షేక్ సత్తార్, చంద్రారావు, అన్నెశాస్త్రి, రవి, గోపీకృష్ణ, కార్తిక్, పవన్, కోటి, మణి, సాయి తదితరులున్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24

టగ్ ఆఫ్ వార్ విజేత రిషి జట్టు

ఉస్మానియా యూనివర్సిటీ స్థాయి టగ్ ఆఫ్ వార్ ఛాంపియన్ షిప్ పోటీలు హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి మహిళా కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. యూనివర్సిటీ స్థాయిలో సుమారు 13 బృందాలు పోటీలో తలపడ్డాయి. విజేతగా రిషి మహిళా కళాశాల జట్టు బృందం నిలివగా.. రెండో స్థానంలో మెహిదీపట్నంకు చెందిన సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల బృందం, మూడో స్థానంలో బేగంపేట్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బృందం నిలిచింది. కాగా ఈ పోటీలను తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వీసీ విజ్జుల్లతా, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఐసీటీ సెక్రటరీ డాక్టర్ దీపికారావు, కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాధవీలత, ప్రిన్సిపాల్ కామేశ్వర్‌రావు, పీడీ రాజు, జ్యోతి, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధి సుధ, ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

- మియాపూర్, జనవరి 24

ప్రమాదాల్లేని ప్రయాణం లక్ష్యం: ఆర్ఎం

మియాపూర్, జనవరి 24 : ప్రమాద రహితమైన ప్రయాణంతో పాటు ఇంధన పొదుపు లక్ష్యంగా డ్రైవర్లు కృషి చేయాలని రంగారెడ్డి ఆర్‌టీసీ ఆర్ఎం శ్రీధర్ అన్నారు. తద్వారా ప్రజలకు సంస్థపై మరింత విశ్వాసం ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. మియాపూర్ ఆర్‌టీసీ డిపో 2 లో డ్రైవర్స్ డే వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు, ఉత్తమ కిలో మీటర్లను సాధించిన డ్రైవర్లు డాక్యా, ఆంజనేయులు, చారి, రావు, రెడ్డి లచ్చయ్య, రెడ్డి, చంద్రశేఖర్, తిరుపతయ్య, రవి, సత్తయ్య, జహంగీర్, ముక్తార్, హమీద్ ఖాన్‌లకు డీఎం రామయ్యతో కలిసి ఆర్ఎం బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు బహుమతులను అందిస్తున్న ఆర్‌టీసీ ఆర్ఎం శ్రీధర్, చిత్రంలో డీఎం రామయ్య ఇతర అధికారులు

తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జనవరి24: తల్లి మందలించిందని కూతురు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లి గ్రామంలో నివాసం ఉం టున్న రామారావు, ఉమాదేవి దపంతుల కూతురు పూజిత(22) చదువు మధ్యలో ఆపివేసి ఇంటివద్దనే ఉంటున్నది. మంగళవారం ఇంట్లో తన తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైంది. తన రూంలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో గూగుల్, వర్చుసా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లయింట్ మీట్

దుండిగల్,జనవరి24: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లోని మర్రిలక్ష్మన్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో బుధవారం గూగుల్, వర్చూసా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లయింట్ మీట్ కార్యక్రమం జరిగింది. విర్చూసాలో ఎంఎల్ఆర్ఐటీ కళాశాల విద్యార్థులు కనబరిచిన అత్యుత్తమ పనితీరుతో పాటు గత సంవత్సరం దేశవ్యాప్తంగా అత్యధిక ప్లేస్‌మెంట్లను సాధించడం పట్ల సంస్థ సీనియర్ డైరెక్టర్, టాలెంట్ మేనేజ్‌మెంట్ హెడ్ మేకావెంకటపతి ఎంఎల్ఆర్ఐటీ యాజమాన్యాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో గూగుల్ వెండర్ ప్రొగ్రాం మేనేజర్ ఎం.యోగేశ్, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మన్‌రెడ్డి, డైరెక్టర్ మర్రి అనుశ్రేయారెడ్డి, ప్రిన్సిపాల్ డా.కే.శ్రీనివాసరావు, డీన్.డా.రాధికాదేవి, ప్లేస్‌మెంట్ అధికారి రవిచంద్ర, ఐటీ విభాగాధిపతి డా.రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి తమ కళాశాలను సందర్శించిన విర్చూసా, గూగుల్ బృందాలకు ధన్యవాధాలు తెలపారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు కళాశాల విద్యార్థులకు రూ.1లక్ష చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలని వినతి

కూకట్‌పల్లి జడ్సీ అభిలాషకు వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : కూకట్‌పల్లి జోన్ పరిధిలో చేసిన పనులకు గాను జీహెచ్ఎంసీ నుంచి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కూకట్‌పల్లి జోన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషకు వినతిపత్రం అందించారు. కూకట్‌పల్లి జోన్ పరిధిలో 100కి పైగా కాంట్రాక్టర్లు రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, ఇతర పనులను చేయడం జరిగిందన్నారు. గత 10 నెలల కాలంగా సుమారు రూ.300 కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు ఐలయ్య, డి.రాజు, మురహరిరావు, శంకర్, బాలరంగయ్య, మల్లేశ్ తదితరులున్నారు.

వృద్ధుడు అదృశ్యం

పెరుమాళ్లు (పాతచిత్రం)

జగద్గిరిగుట్ట, జనవరి 24: ఇంటినుంచి వెళ్లిన వృద్ధు డు తిరిగిరాలేదు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోజరిగింది. వారి వివరాలమేరకు.. జగద్గిరిగుట్ట సమీపం రిక్షాపుల్లర్స్ కాలనీలో నివాసముండే కిరణ్‌కుమార్‌ప్రవేటు ఉద్యోగి. ఇతని తండ్రి పెరుమాళ్లు(58)అనారోగ్యం తో ఇంటివద్దే ఉంటాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. అతని ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితంలేకపోవడం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు జేఎన్‌టీయూహెచ్‌లో జాతీయ ఓటరు దినోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని జేఎన్ ఆడిటోరియంలో నేడు జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వర్సిటీ పీఆర్‌వో పి.ప్రసన్న ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES
CONSUMER DISPUTES REDRESSAL, RANGA REDDY DISTRICT,
AT: L.B NAGAR EXECUTION APPLICATION NO. EA/14/2023
IN
COMPLAINT CASE NO. CC/104/2017

Between:
Mr.N. Edukondalu, S/o Late Mr. N. Anjaneyulu, Died Per LR'sN.Shivanagendramma and others ....Petitioners/Complainants
And
Mrs. Bobbili Bharathi and 6 others ...Respondents No.4/Opposite Parties

To
Mr. Shaik Musthafa, S/o Hussain, aged 43 Yrs, Occupation: Pvt. Employee, R/o H. No. 1-112/4/5, Miyapur, Sherilingampally, Ranga Reddy District. ...Respondent No.4/Opposite Party No.4

The above Execution Application has been filed by my client for non-compliance of orders in CC No.104/2017, dated 21.10.2019 against you and the said Execution Application stands posted to 09.02.2024 for your appearance. You are, therefore, hereby directed to appear before the Honourable Commission on the above date at 10.30 AM either in person or through your counsel, failing which the matter will be decided by the Honourable Court in your absence as per law.

/BY THE ORDER OF THE HONOURABLE COURT/
Sd/- K.RAJASHEKAR, Advocate
6-3-249/2/307, Flat No.307, Gayatri Apartments, Road No.1, Banjara Hills, Hyderabad-500034
krsadvocates@gmail.com,Mob. No. +91 7273994999

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
Crl.P.NO. 6488 OF 2014

BETWEEN
Kolla Madhava Reddy S/o K. Gal Reddy, aged about 68 years, Occ: Business, M.D M/s K.M.R. Estates and Builders Pvt. Ltd., Khajaguda, R/o Plot No.38, Park View Enclave, Manovikasnagar, Bowenpally, Secunderabad. ......Petitioner.
AND
The State of Telangana rep by its P.P High court through SHO, P.S Raidurgam, Ranga Reddy District. and others.

To,
2. Bandi Ganesh S/o Papaiah, aged about 33 years, Occ: Village Revenue Officer, Gachibowli village, Serilingampally Mandal, Ranga Reddy District. R/o H.No.3-40, Ibrahimbagh, Gachibowli village, Serilingampally Mandal, Ranga Reddy District ...Respondent

Please take notice that the Petitioner filed Crl.P.NO. 6488 of 2014 to Quash the proceedings in C.C.No.42 of 2013, on the file of the Principal Junior Civil Judge cum Judicial I class Magistrate (Land Grabbing Act) Ranga Reddy District at L.B.Nagar in Crime no.283 of 2013 of P.S Raidurgam Ranga Reddy District. It is hereby put to notice that the above said Crl.P No.6488 of 2014 will be posted on 29-1-2024 and you are required to appear either in person or through an Advocate on that day if you choose to contest the matter.

Sd/- M/S.SRINIVAS VELAGAPUDI (5827)
Advocate
H.No.8-2-268/C/10, Arora Colony, Road No.3, Banjara Hills, Hyderabad- 34. Cell: 9848996008